నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

27న చలో కలెక్టరేట్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులను ఇచ్చిన మాట తప్పి మోసం చేసిన ప్రభుత్వం 27న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు జేఏసీ జిల్లా కన్వీనర్ నల్లవెల్లి కురుమూర్తి ,జేఏసీ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, జేఏసీ నాయకులు వెంకటేష్ గౌడ్ ,వెంకట రాములు, అంజనేయులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గత 34 రోజులుగా జరిగిన సమ్మెలో ప్రభుత్వ ఒప్పుకున్న డిమాండ్లను పరిష్కరించనందున, ప్రభుత్వం మోసం చేసినందున చలో కలెక్టరేట్ కార్యక్రమం కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు., ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటిటీ సౌకర్యాలు, ప్రమాద బీమా 10 లక్షలు ,పెన్షన్ ,కనీస వేతనాలు అమలు చేస్తామని మంత్రి దయాకర్ రావు ఇచ్చిన హామీ తుంగలో తొక్కినందున తిరిగి పోరాట కార్యక్రమాలు చేపట్టామని జేఏసీ రూ పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయానికి బుధవారం 11 గంటల వరకు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న అభిమన్యు రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలోని అంజమ్మ తండా జడ్పీటీసీ మోహన్ నాయక్ తండాలో మంగళవారం వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాందిని నర్సింహా నాయక్, జెడ్పిటిసి మా నాయక్, గ్రామ పెద్దలు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాట

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా సమ్మెలు, నిరసనలు, వ్యక్తం ఆందోళనలు పదును పెట్టారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటులో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వివిధ ప్రభుత్వ శాఖలలోని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పోరాట బాట పట్టారు. ప్రభుత్వం ఇరుకున పెట్టేందుకు పెట్టేందుకు అన్ని రంగాల కార్మికులు ఉద్యోగులు మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో నిరంతరం నిరసనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్పందిస్తుందా ఈ నిరసనల వెల్లువ పెరిగి ప్రభుత్వ ఓటమికి కారణం అవుతుందా వేచి చూడాల్సిందే.

- సమ్మెలో అంగన్వాడీలు, ఏఎన్ఎంలు
- ఆశా వర్కర్లు, సమగ్ర శిక్ష ఉద్యోగులు
- సమ్మెకు సై అంటున్న మన్సిపల్ కార్మికులు
- సీపీఎస్ రద్దుకు ఉద్యోగుల డిమాండ్
- ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే లక్ష్యం
- కార్మిక సంఘాలు వ్యూహాత్మక ఎత్తుగడలు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల కొంత సానుకూలంగా స్పందిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడో దశ ఎన్నికలకు సిద్ధమవుతున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఈ రంగాలలోని పని చేస్తున్న వారి నుండి వ్యతిరేకత రాకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నది. గత నాలుగు మాసాల క్రితం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలని 16 రోజులుగా సమ్మె చేశారు.



ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించిన చివరకు దిగిరాక తప్పలేదు. అదే బాటలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, పాలమూరు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులు గత రెండు మాసాలుగా నిరసనబాట పట్టారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రధానంగా సిఐటియు కీలక భూమిక పోషిస్తూ అంగన్వాడీలు రెండోవ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హక్కుల కోసం సమ్మె నిరసనలు ఉన్నారు. గత 14 రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు తమని క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని సమ్మె కొనసాగిస్తున్నారు. ఆశా వర్కర్లు సమ్మెలోకి వెళ్లారు. ప్రభుత్వం ప్రత్యమ్న ఏర్పాట్లు చేయడానికి ముమ్మరంగా ప్రయత్నించిన సానుకూల స్పందన రావడం లేదు. అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం కొన్ని అంగీకరించిన తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్తో సమ్మెలో ఉన్నారు. గ్రామాలలో బస్తీలలో పేదలకు నిరంతరం వైద్య సేవలు అందించే ఆశా వర్కర్లు ఉద్యోగ భద్రత కల్పించి ఫిక్స్ వేతనాలు చెల్లించాలని సమ్మెబాట పట్టారు. ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మె విరమించమని కరాకండిగా చెబుతున్నారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గత 20 రోజులుగా ధర్నా చౌక్ లో దీక్షలు కొనసాగిస్తున్నారు. ఇటీవలే గ్రామ లో పనిచేసే పంచాయతీ కార్మికులు సమ్మెను ప్రభుత్వ హామీతో విరమింప చేశారు. పదవి విరమణ పొందిన తర్వాత ఉద్యోగులకు జీవనాధారమైన పాత పెన్షన్ సాధన కోసం ఉద్యోగులు నిరసన లు చేస్తున్నారు. ఎన్నికలవేళ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పిఆర్సి ఇస్తున్నట్లు మధ్యంతర భృతి ఇస్తున్నట్లు చర్చ జరుగుతుంది. ఉద్యోగ ఉపాధ్యాయ లలో ప్రభుత్వం విధానం పై మిశ్రమ స్పందన వస్తున్నది. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు తమ డిమాండ్లను హక్కులను నెరవేర్చాలని సమ్మెకు సిద్ధం అవుతున్నారు. ఇటీవల మిషన్ భగీరథలో పనిచేసే కార్మికులు నిరసనలు కొనసాగిస్తున్నారు.ఎన్నికలవేళ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి కార్మికుల హక్కులు నెరవేర్చుకుని అందుకు వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ యుహంలో భాగంగానే కార్మిక సంఘాలు అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న చిన్న ఉద్యోగులను ఐక్యం చేసి నిరసనలు ధర్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వామపక్ష పార్టీలతో దూరం పెరిగిన వేళ ఉద్యమాలకు పదును పెట్టారని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అన్ని కార్మిక సంఘాలు వామపక్ష పార్టీల గుప్పెట్లు ఉన్నాయి. ఎన్నికలవేళ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు చిన్నా ఉద్యోగులు ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాల బాట పట్టారు. ఈ వ్యతిరేకతను తగ్గించేందుకు ప్రభుత్వం ఎలాంటి హామీలతో ముందుకు వస్తుందో లేక మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని చూసుకుంటుందో వేచి చూడాల్సిందే.

ప్రభుత్వం కార్మికుల పరిష్కరించాలి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో కార్మికులకు హామీలు ఇచ్చి మాట తప్పిందన్నారు. ప్రజలకు ఇటు ప్రభుత్వానికి నిత్యం సేవలు చేసేది కింది స్థాయి కార్మికులే. వారితో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనం సకాలంలో ఇవ్వడం లేదు. ప్రభుత్వ స్పందన కోసం 9 సంవత్సరాలు వేచి చూశామని, చివరకు నిరసనలు సమ్మెబాట పట్టక తప్ప లేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తప్పదని హెచ్చరించారు.

నల్లవెల్లి కురుమూర్తి
సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

పంచాయతీ కార్యదర్శుల పనితీరు పరిశీలన

నవతెలంగాణ-గండీడ్



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును బట్టి రెగ్యులరైజేషన్ లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బల్సూర్ గొండ,కప్లాపూర్ సాలార్ నగర్, లింగాయపల్లి,సంగాయిపల్లి గ్రామాల్లో జిల్లా ఎవల్యూషన్ కమిటీ సభ్యులు సందర్శి ంచారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను, హరితహారం,నర్సరీల నిర్వహణ గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ యాదయ్య జిల్లా ఫారెస్ట్అధికారి సత్యనారాయణ, డీఎస్పీ మహేష్ గౌడ్,డిపిఓ భద్రం వెంకటేశ్వర్లు,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,ఎంపీఓ శంకర్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు శిరీష రెడ్డి,శోభారాణి,సంజీవరెడ్డి, శ్రీనివాసులు,కీర్తి రెడ్డి తరులుపాల్గొన్నారు.

28న మిలాద్ జులూస్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మిలాదున్నబీ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన మిలాద్ జులూస్ ఊరేగింపు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మిలాద్ జులూస్ జిల్లా కమిటీ చీఫ్ ప్యాట్రన్ సయ్యద్ అబ్దుల్ రజాక్ షాఖాద్రీ, అధ్యక్షులు మజహర్ హుస్సేన్ షహీద్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సయ్యద్ అఫ్రోజ్ షాఖాద్రీ వెల్లడించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని షాసాబ్ గుట్ట దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సారి కూడా మిలాదున్నబీ వేడుకలను వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 28న అసర్ నమాజ్ అనంతరం సాయంత్రం 5 గంటలకు మిలాద్ జులూస్ ర్యాలీ మక్కామసీద్ నుంచి ప్రారంభమవుతుందని, అనంతరం క్లాక్ టవర్ నుంచి సామూహికంగా మున్సిపల్ కార్యాలయం, అశోక్ టాకీస్, అంబేద్కర్ చౌరస్తా, న్యూటౌన్ మీదుగా షాసాబ్ గుట్ట దర్గా ఆవరణకు చేరుకుంటుందన్నారు. అనంతరం దర్గా ఆవరణలో ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ధార్మికవేత్త మౌలానా అహ్మద్ నక్షబందీ ధార్మిక సందేశం ఇస్తారని తెలిపారు. మోటార్ సైకిల్ లేకుండా మిలాద్ ర్యాలీలో పాదయాత్రగా పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు ఖాజీ గౌస్ మొహియొద్దీన్, రఫీక్ పటేల్, మీర్ షోయబ్అలీ, తఖీ హుస్సేన్ తఖీ, ఇలియాజ్ ముజాహిద్, ఇబ్రాహీం నక్షబందీ, ఇమ్రాన్, అబ్దుల్లా సున్నీ పాల్గొన్నారు.

నేడే ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ మిడ్జిల్

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం అవరణ లో ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి 46 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల బుధవారం పంపిణీ చేయనున్నట్లు ఎంపిపి బరిగెల సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని అన్ని గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహబూబ్ నగర్‌లో అంతర్జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ ఫెయిర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ హబ్ (పవర్డ్ బై వన్ విండో) ఆధ్వర్యంలో అక్టోబర్ 22న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పురావస్తు శాఖామంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహబూబ్ నగర్ లాంటి పట్టణాల్లో మొట్టమొదటి సారిగా అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలను ఆహ్వానించి ఉచితంగా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన తెలిపారు. అడిగిన వెంటనే ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ హబ్ నిర్వాహకులు ఇక్కడ 20కు పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫెయిర్ ద్వారా జిల్లా నుంచి విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు చక్కని అవకాశం లభిస్తుందన్నారు. విదేశాల్లో ఏం చదవాలో, ఏఏ విశ్వవిద్యాలయాల్లో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందో తెలుసుకునడంతో పాటు విదేశాల్లో చదువుకునేందుకు వర్తించే ఉపకారవేతనాలు మొదలైన సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబయి, ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో వివిధ కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మన జిల్లా విద్యార్థులు దసరా సెలవుల్లో ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సును సద్వినియోగం చేసుకునాలని కోరారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ హబ్ (పవర్డ్ బై వన్ విండో) బిజినెస్ డెవలప్ మెంట్ మేనేజర్లు వినయ్ కుమార్, అంకిత్ జైన్ పాల్గొన్నారు.

గుంతల మయంగా రంగారెడ్డిపల్లి-పరిగి రోడ్డు



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని రంగారెడ్డి పల్లి నుండి దాదాపూర్ మీదుగా పరిగి వెళ్లే రోడ్డు భారీ గుంతలు పడ్డాయని వర్షాలు పడడం వల్ల గుంతలు నీటితో నిండి లోతు తెలియక వాహనాలు తరచూ అదుపుతప్పి కింద పడటం జరుగుతుంది. నిత్యం జిన్నారం,చిన్నవార్వాల్,పెద్దవార్వాల్,సాలార్ నగర్, జక్లపల్లి, లింగాయపల్లి,గ్రామాలప్రజలు విద్యార్థులు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈరోడ్డుపై వెళ్లాల్సి ఉంటుందని చెలిమిల్ల గేటు నుండి రంగారెడ్డిపల్లి వరకు ఏడు కిలోమీటర్ల రోడ్డు అడుగడుగునా ఉన్న గుంతల వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని,భారీ గుంతలు పడడం వల్ల వాహనాలపై వెళ్లడానికి ప్రయాణికులు,వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని,ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చాలని ప్రయాణికులు వాపోతున్నారు.రోడ్డు మరమ్మత్తు కోసం టెండర్ పూర్తయిందని సంవత్సరం తరబడి చెప్తున్నా నేటికీ రోడ్డు మరమ్మత్తు కాలేదని వివిధ గ్రామ ప్రజలు,విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

29న కేవీపీఎస్ ధర్నా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 342 జీవో ప్రకారం దళితులకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని విద్యుత్ సౌదా ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆది విష్ణువర్ధన్ తెలిపారు. ఉచిత విద్యుత్ అర్హులపై పాత పాలమూరులో మంగళవారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్కు అర్హులయ్యే వారందరూ ఆధార్ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, విద్యుత్ బిల్లు వంటి వివరాలతో ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం జీవో జారీచేసి ఏళ్లు గడుస్తున్న కిందిస్థాయిలోని అధికారులు జీవోను అమలు చేయకుండా దళితుల చేత బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఉచిత విద్యుత్ పై తమ సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో చైతన్యం కల్పిస్తున్నా మని తెలిపారు. ఢిల్లీ ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ఉచిత విద్యుత్ ను 300 యూనిట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు వేణు గోపాల్, నాయకులు వేణుగోపాల స్వామి పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ- హన్వాడ



మండలంలో ని వేపూరు అద్దె కుంట తండా లింగంపల్లి గుండాల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు తండాలను పంచాయతీలుగా గుర్తించలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలలో తమ తమ రాజ్యం అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ప్రత్యేకత గ్రామపంచాయతీలుగా గుర్తింపు ఇచ్చి ఏర్పాటు చేశారన్నారు. అయోధ్య నగర్ గ్రామంలో ఐదు లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలును , 12 లక్షల రూపాయలు నిధులతో మహిళా భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సూర్య నాయక్ తండలో 10 లక్షల లీటర్ల ఓరి ట్యాంకు నగర గుండు తండాలో 12 లక్షల 70000 వ్యయంతో మంచినీటి వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టారన్నారు. అత్య కుంట తండాలో ఐదు లక్షల సీసీ రోడ్లు ప్రారంభించారు 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ జెడ్పీటీసీ విజయనిర్మల, రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ కృష్ణ యాదవ్ రైతు సమితి మండల అధ్యక్షుడు రాజు యాదవ్, పాలమూరు ప్రజాప్రతినిధులు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,తహసీల్దార్ శ్రీనివాసులు అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు వినతి పత్రాలందజేత

నవతెలంగాణ - రాజాపూర్



సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య భీమా 10 లక్షలు కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడీ సమ్మె 16 రోజు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ,అంగన్వాడీ యూనియన్ నాయకులు గౌసియా బేగం, రవికుమారి, సునీత, చంద్రకళ పాల్గొన్నారు.

జడ్చర్ల: తెలంగాణ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు 16వ రోజు సమ్మె కొనసాగుతుంది మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్ రావుకి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ సత్తయ్య, సరోజ ,ప్రభావతి, మహేశ్వరి, రాజ్యలక్ష్మి, హైమావతి, సుధారాణి, కవిత, పద్మ, లక్ష్మి ,నరసమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- బాలానగర్



నవ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 72 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు చాది మూబారక్ చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలో లోకిరేవు రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం గృహలక్ష్మీ లబ్ది దారులకు ధ్రువపత్రాలు అందజేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72మందికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద చెక్కులు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 9 ఏళ్లలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టడంతో నేడు తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పనిచేసే ప్రభుత్వన్నీ గుర్తించాలని అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

బీసీల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ : బీజేపీ

మహబూబ్ నగర్ : ఆనాటి జవహర్ లాల్ నెహ్రూ నుండి నేటి సోనియా గాంధీ యూపీఏ పాలన వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని బిజెపి పార్టీ రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఏఎస్ గార్డెన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అను కున్నది సాధిస్తారని మరోసారి రుజు వైయి ందని తెలిపారు. భారతదేశంలో ఎన్నో ఏళ్ల కల చట్టసభల్లో మహిళలకు 33 శాతం బిల్లు తీసుకొచ్చి చరిత్ర సృష్టించారని తెలిపారు. రాహుల్ గాంధీ మహిళా బిల్లు విషయంలో ముసలి కన్నీరు కారుస్తూ బీసీల జనాభా తేల్చాలని చట్టసభల్లో వారికి స్థానం కల్పిం చాలని మోసపూరిత మాటలు మాట్లాడాలని తెలిపారు. బిజెపి అధికారంలో ఉన్నందుని దేశవ్యాప్తంగా బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని తెలిపారు. అక్టోబర్తే 1వ దీన అనేక అభివృద్ధి పనులను ప్రారం భిస్తూ రాష్ట్రానికి వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ పాల మూరు పట్టణానికి సమీపంలోని అమి స్తాపూర్ లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో జాతీయ నాయకురాలు డీకే అరుణ, ఏపీ జితేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి, ఆచారి ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశ వర్కర్ల సమ్మె



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామీణ బస్తీలలో పేదలకు నిత్యం వైద్య సేవలు అందించే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలివ్వాలని ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో టీటీడీ కళ్యాణమండపం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు 2 వ రోజు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్ర కాంత్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలివ్వాలని డిమాండ్ చేశారు.లేనియెడల వివిధ రూపాల్లో ఆందోళన పోరా టాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ, భాగ్య, పద్మ ,ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మి ,భువనేశ్వరి, సౌజన్య,చంద్రలేఖ, నాగలక్ష్మి, మల్లేశ్వరి, మహాలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జడ్చర్ల : ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జడ్చర్ల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రెండవ రోజు నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మెను ఉద్దేశిస్తూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ.సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శివలీల నర్సమ్మ, సాజిదా సునీత, కృష్ణవేణి, జయలక్ష్మి, షబానా, వసంత ,ఇంద్ర, శ్యామల ,శ్రీదేవి పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరింది. ఆశాలు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు విజయలక్ష్మి లక్ష్మి తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి





డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగ 2వ రోజు సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోయిలకొండ మండల కేంద్రంలో జరిగిన సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఇందులో యూనియన్ నాయకులు రాజేశ్వరి, రామేశ్వరీ ,లావణ్య, చంద్రకళ ,పద్మ ఆనందమ్మ, చంద్రకళ, గౌతమి, షాలు ,శిరీష, రాజమణి తదితరులు పాల్గొన్నారు

మిడ్జిల్ : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండో రోజు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఎదుట సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు లక్ష్మమ్మ, , నర్మదా, యాదమ్మ రాజేశ్వరి ,తిరుపతమ్మ ,రాధిక, పుష్ప ,విజయలక్ష్మి చెన్నమ్మ సుజాత, చంద్రకళ, కవితా, స్వప్న, లక్ష్మమ్మ, జుబేదా బేగం, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో రెండవ రోజు ఆశ వర్కర్ల నిరవధిక సమ్మెలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ,పిఎఫ్, గ్రాజివిటీ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సావిత్రి, అమృత, యాదమ్మ, వినీల, జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ వనపర్తి రూరల్

సెప్టెంబర్ 29న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావు వనపర్తి జిల్లా పర్యటనకు రావడం జరుగుతుందని ఎలాంటి అవంతరాలు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి సంబంధిత శాఖల అధికారులతో కలిసి కృష్ణదేవరా పాలిటెక్నిక్ కళాశాల, ఐటి హబ్, బహిరంగ సభాస్థలి, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్, సురవరం సాహితి కళాభవనం లను సందర్శించి చివరి దశలో మిగిలిపోయిన పనులను పరిశీలించారు సభాస్థలికి కావలసిన ఏర్పాట్లు, చారిత్రక కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం పునర్నిర్మాణ భవనం, సమీకృత మార్కెట్ భవనం, సురవరం సాహితి భవనంలో ప్రారంభోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై కలెక్టర్ ఎస్పీ లకు దిశా నిర్దేశం చేశారు సెప్టెంబర్ 28 ఉదయం వరకు అన్ని నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, డి.ఎస్.పి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవనం మంజూరు చేయాలి

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే హాజరు కావడం జరిగింది. దీంతో గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు మహిళలు గ్రామంలో మహిళా సంఘం సమావేశం నిర్మించుకునేందుకు భవనం లేకపోవడంతో ఇతరుల ఇండ్ల దగ్గర సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దీంతో ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని గ్రామానికి మహిళా సంఘం భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగ ణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు రామకృష్ణ,పోషన్న పాల్గొన్నారు.

లక్కీ డిప్ ద్వారా
డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలక కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లక్కీ డిప్ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారు. మంగళవారం స్థానిక సహారా ఫంక్షన్ హాల్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు తాసిల్దార్ లక్ష్మి పురపాలక కమిషనర్ ఆదిశేషు పురపాలకవర్గం ఆధ్వర్యంలో లక్కీ డిప్ నిర్వహించారు. మొత్తం పురపాలక కేంద్రంలో 204 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం నిర్మించగా వాటికోసం 890 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వే ప్రకారం 331 మందిని అర్హులుగా ప్రకటించారు. 204 ఇండ్లలో 57 ఇళ్లను రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి కేటాయించగా మిగిలిన వికలాంగులకు కోట కింద 07 , 140 ఇండ్లకు మంగళవారం లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. అందులో వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల రిజర్వేషన్ల ప్రకారం లబ్ధిదారులను లక్కీ టిప్ ద్వారా ప్రజలందరి సమక్షంలో ఎంపిక చేశారు. ఎంపికైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తా మన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, రామకృష్ణ, గోపి బాబు, పార్వతీ మహేందర్ గౌడ్, సుమతి ఎల్లయ్య అశ్విని సత్యనారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్‌కుమార్ రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసమే మా ప్రభుత్వం : ఎమ్మెల్యే



పాన్‌గల్ : ప్రజల సంక్షేమం కోసమే మా ప్రభుత్వం పని చేస్తుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు పాన్గల్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించడానికి అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదికలో జరిగిన సభలో వారు మాట్లా డుతూ ఇంటింటికి తాగునీరు ప్రతి రైతు పొలానికి సాగునీరు అందించిన ఘనత ప్రభుత్వం దన వారన్నారు. ప్రతి ఆడుపరుచులకు వివాహం చేసుకున్నవారికి లక్ష 16 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సర్పం చులు అందించారు.కార్యక్రమంలో పాన్గల్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి వరలక్ష్మి కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిషన్ నాయక్, వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్ ,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో అన్నదానం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం బీసీ కాలనీ హనుమాన్ నగర్ నందు వినాయకుని మండపం దగ్గర తొమ్మిదో రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం బోల మంజుల కరుణాకర్, మరియు వారి తనయులు తరుణ్, హర్షవర్ధన్, వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ గాయత్రి శ్రీనివాసులు ముదిరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజేష్, భరత్ ,వాసు, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

' ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలి '

పాన్‌గల్ : పానగల్ మండల సమస్యలను పరిష్కరించాలని కోరుత పాన్గల్ మండల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం పానగల్ మండల కేంద్రానికి కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డికి వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్య నాయక్, మండల కార్యదర్శి దేవేందర్ ,మండల నాయకులు రాము ,బాబు నాయక్ ,బాలు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకటయ్య ఇన్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

వనపర్తి రూరల్ : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ లు వారికి సంఘీభావం తెలుపుతూ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ ధర్నా కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, ఐఎఫ్‌టియూ దొట్ల కురుమయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు హనుమంతు నాయక్, పుష్ప, రాములు,, సి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జేఏసీ నాయకులు హనుమంతు నాయక్ ,రాములు, పుష్ప, సుగ్రీవుడు దాస్, హనీఫ్, చంద్రశేఖర్ ,శ్రీను ,శివ, కుర్మయ్య, రాజకుమార్ నరేష్, తిరుపతయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఓటు చైతన్య సదస్సు

నవ తెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురం గ్రామం నందు మంగళ వారం మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో ఓటు చైతన్య సదస్సు నిర్వహి ంచారు. అనంతరం తహసీల్దార్ రాజు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ వినియో గించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకో వాల న్నారు. దొంగ ఓట్లు పడకుండా మరియు డబల్ ఓట్లు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బి చెన్నయ్య ,కావలి లక్ష్మన్న, భగవంతు ,హనుమన్న ,లింగన్న ,బాబు ,మహేందర్ ,చేన్న రాయుడు, వెంకటేష్ ,బాలకృష్ణ, రాజు , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

- ఐలమ్మ జయంతి వేడుకలు
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె ప్రతి ఒక్కరికి ఆదర్శమూర్తి అని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు ఆమె జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ కూడలినందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం వివేకానంద చివరస్త దగ్గర వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ముద్దుబిడ్డలు, త్యాగదనులు, తొలి దశ, మలిదశలో అసువులు బాసిన అమరవీరులకు ప్రభుత్వం ద్వారా జయంతి ఉత్సవాలు వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







వనపర్తి రూరల్ : తెలంగాణ వీర లారీ చాకలి ఐలమ్మ అని ఆమె గొప్ప స్ఫూర్తి ప్రదాత అని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నిజాం సర్కారుకాలంలో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకుని పండించిన పంటకు అన్యాయంగా శిస్తు కడుతున్నామని చెప్పి ఈ విధంగా దోచుకు వెళుతుంటే ఆమె జీర్ణించుకోలేక అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమెతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కలిపి ఒక మంచి ఉద్యోమం నడిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు బీసీ సంక్షేమ అధికారి బి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గౌడ సంఘస్తులు ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్,రజక సంఘం అధ్యక్షులు దేవరకొండ విజయ్, బీసీ సంఘ కుల నాయకులు మరియు బీసీ సంఘం అధికారులు పాల్గొన్నారు.

పెబ్బేరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ ముందున్న స్వర్గీయ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల ప్రెసిడెంట్ విజయ్ వర్ధన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు గంధంరంజిత్ కుమార్,టౌన్ ఉపాధ్యక్షుడు రజక నరసింహ, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్,మాజీ డైరెక్టర్ రాములు,సీనియర్ నాయకులు మోతె రాములు,రాజా గౌడ్,సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్, టౌన్ యూత్ నాయకులు, వినయ్ ,హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు ,అమర చింత పట్టణాలలో మంగళవారం చాకలి ఐలమ్మ 128 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ , మున్సిపల్ కార్యాలయం నందు ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేశారు.కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు రామకృష్ణ ,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,రజక సంఘం అధ్యక్షులు బలరాం ,రమేష్, రాము,శ్రీను,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. అమరచింతలో.. కొత్త బస్టాండ్ సమీపంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుతారీ శ్రీనివాసులు, ఏస్.సవరన్న, కమిటీ సభ్యులు జన్ను రాములు, స్వామి ,చిన్న రాజా, సుతారి వెంకటేష్ ,వెంకటమ్మ పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ప్రజా నాట్యమండలి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో మంగళవారం ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు తిరుపతయ్య,అంగన్వాడీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద,నాయకులు కురుమూర్తి, శేఖర్,మహేందర్,డీలర్ వెంకట్రాములు,దేశి లక్ష్మయ్య, సూరిబాబు,అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- వీపనగండ్ల

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో మంగళవారం రోజు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి 20 లక్షలు వ్యయంతో నిర్మించే భవనానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం, అదేవిధంగా 15 లక్షల వ్యయంతో ఎస్సీ కమిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం చేపట్టారు, అనంతరం బస్టాండ్ చౌరస్తాలో ఎల్ఈడీ లైట్లు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు 24 గంటల కరెంటు, సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు దళిత బంధు రైతుబంధు, పంట రుణమాఫీ, రైతు బీమా, వృద్ధాప్య, వికలాంగుల, వితంతు ,పెన్షన్లు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు, గ్రామస్తులు గ్రామానికి బస్సు సౌకర్యం లేదని ,డ్రైనేజీల సమస్య, అసంపూర్తి రోడ్డు నిర్మాణం, స్మశాన వాటికకు రహదారిలేదని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర రావు, గ్రామ సర్పంచ్ విజయకుమార్, ఉప సర్పంచ్ కురుమయ్య కల్వరాల సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, సంపత్ రావు పల్లి సర్పంచ్ రామేశ్వరరావు. మండల రైతు బంధు అద్యక్షులు మల్లయ్య యాదవ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పంచాయతీరాజ్ డిఈ, చిన్నయ్య , వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ రమణ, ఎంపీడీవో కథలప్ప నాయకులు సుదర్శన్ రెడ్డి, మౌలాలి, వేణు మాధవ రెడ్డి, ఎద్దుల సురేందర్ రెడ్డి,, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల వినతులు





వనపర్తి రూరల్ : అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అంగన్వాడీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం సమ్మె చేస్తున్నారని వీరి సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని కాబట్టి మీరైనా ఈ ప్రభుత్వం మనసు మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా ఆలోచన చేసి వీరి సమస్యలను తక్షణం పరిష్కరించాలని వీరి సమస్యలకు పరిష్కారం కోసం జేఏసీతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జి జ్యోతి ,ప్రధాన కార్యదర్శి సుమతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, యూనియన్ నాయకులు విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి,, విజయ, ఈశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, సునీత, విజ్జులత, విజయభారతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

పాన్‌గల్ : మండల కేంద్రంలో గత 16 రోజుల నుండి వివిధ రూపంలో సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ పాన్గల్ మండల కేంద్రానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వచ్చిన శాసనసభ్యులకు అంగన్వాడి కార్యకర్తలు తమ వాహనాన్ని అడ్డుకుని కార్యకర్తలు నినాదాలు చేశారు. మా సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేయ డంతో శాసనసభ్యులు కారు దిగివచ్చి అంగన్వాడి సమస్యలను పరిష్కరించేయుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాల్య నాయక్ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్ అంగన్వాడి మండల అధ్యక్షు రాలు శారద వరలక్ష్మి పాల్గొన్నారు

వీపనగండ్ల : అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాలకు అంగన్వాడి కార్యక ర్తలు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుగుణ భాయ్, కమల ,రాధా, ఎల్లమ్మ, సుగుణ, మహేశ్వరి, పారిజాత, మాధవి, వరలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు ,అమరచింత పట్టణాలలో మంగళవారం అంగన్వాడీ సిబ్బంది 16వ రోజు సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ ,అంగన్వాడీ టీచర్లు రాణి ,విజయ ,సంధ్యా, శారద తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో.. పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీలు వినతిపత్రం సమర్పించారుకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ ఎన్ రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు అజయ్, సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, రేణుక, బాలేశ్వరి ,వజ్రమ్మ, స్వర్ణ, లక్ష్మి పద్మ పాల్గొన్నారు.

మదనాపురం : అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు మదనాపురం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ అధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద,ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి : మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్వాడీ ల నిరవధిక సమ్మె నేటికీ 16వ రోజుకు చేరింది. ఈ సమ్మె కార్యక్రమంలో టీచర్స్. సునందమ్మా, జయమ్మ, లక్ష్మి, కరుణ, విజయమ్మ హెల్పస్, నాగలక్ష్మి, సంజమ్మ, బాలమ్మ, ఈశ్వరమ్మా తదితరులు పాల్గొన్నారు.

మధుగం రామచంద్రయ్యకు ఘన నివాళులు

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన మదగం, రామచంద్రయ్య మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామానికి చేరుకొని మదగం, రామచంద్రయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల ,సురేందర్ రెడ్డి, గ్రామ రైతుబంధు అధ్యక్షులు కోదండడం, నాయకులు కోటిరెడ్డి, వడ్డే తిరుపతయ్య, బొడ్డుపల్లి మన్యం, దండు గణేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు .

బాలకృష్ణ కి ఘన నివాళి

నవతెలంగాణ -వనపర్తి రూరల్



గ్రామ పంచాయతీ కార్మికుడైన సవాయిగూడెం కి చెందిన బాలకృష్ణ గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ మండల నాయకులు, పెంటయ్యలు బాలకృష్ణ ఇంటికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్ర ఆయన కుటుంబానికి ఓదార్పునిస్తూ ఆయన పార్టీ ఉదయానికి పూలమాలలు వేసి తక్షణ సహాయార్థం పదివేల రూపాయలు వారి కుటుం బానికి అందజేశాడు. 2 లక్షల బీమా సౌకర్యం ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఇంటిపై నుండి దూకి మహిళ ఆత్మహత్య.

నవతెలంగాణ - ఆత్మకూర్

పట్టణంలో మంగళవారం ఇంటి పై నుండి దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినది. ఇట్టి సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం. ఆత్మకురు పట్టణంలో రామకృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న చంద్రకళ పుల్లారెడ్డి దంపతులకు కూతురు రవళి మృతి చెందడం జరిగింది . మృతురాలి తల్లి చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం. ప్రకారం తన కూతురికి గద్వాల జిల్లా కొండ పేట గ్రామానికి చెందిన రాజ వర్ధన్ రెడ్డితో వివాహమైనదని అయితే వారు ప్రస్తుతం మహబూబ్నగర్లో నివాసం ఉన్నారని, గత 15 రోజుల క్రితం నా కూతురు మానసిక స్థితి సరిగా లేదని తనంతట తానుగా తిట్టుకోవడం ,ఇతరులపై కోపం చూపించడం వంటి చేష్టలు చేస్తున్నదని అల్లుడు రాజ వర్ధన్ రెడ్డి చెప్పినట్లు ఆమె తతెలిపారు,ఆస్పత్రికి చూపించడానికి సెప్టెంబర్ 25న మహబూబ్నగర్ నుండి ఆత్మకూర్ కు తీసుకువచ్చినట్లు అయితే మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో మా గెట్ దగ్గర పెద్ద శబ్దం రావడంతో అనుమానంతో నా కూతురు చూడగా మా ఇంటి చుట్టుపక్కల మా కూతురు కనిపించలేదు .మా ఇంటి పక్కన వారు పరిగెత్తుకుంటూ వచ్చి నరేష్ ఇంటిపై నుండి రవళి క్రింద దూకినది అని చెప్పినారని ,నేను వెళ్లి చూడగా అప్పుడు నా కూతురుగ తలకు బలమైన రక్తపు గాయాలు అయినాయి, కొనఊపిరితో ఉండగా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి చనిపోయినట్లు తెలిపారని ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పారితోషకం లేని ఆశలకు అదనపు పనులు చేయించకూడదు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు మంగళవారనాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో రెండవ రోజు సమ్మెను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ వీటితోపాటు గర్భిణి బాలింతలు చిన్న పిల్లలు ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారని కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని డబ్ల్యూహెచ్‌ఓ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులు కూడా ప్రధానం చేశారని ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశలకు నేటికీ వారికి ఉద్యోగ భద్రత లేదని దీని



ద్వారా మీరు ఎంతో అన్యాయానికి గురవుతున్నారని గతంలో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందని పారితోషకంతో పాటు పారితోషకాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ, సునీతమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటి యుజిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్య అనసూయ, చిట్టెమ్మ, అలివేల, నీలమ్మ, పుష్ప, సంధ్య, మంజుల, శ్యామల, రాధా, లక్ష్మీదేవి, అరుణ, లావణ్య ,సుజాత పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చొరవ

నవతెలంగాణ - మదనాపురం

రోడ్లమీద ప్రమాదాలు జరగకూడదని భావించి మంగళవారం ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకున్నారు.మదనాపురం,నెల్విడి గ్రామాల మధ్య ఉన్న ఊక చెట్టు వాగు సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంత ల మయంగా మారింది.వాహనదారులు అ గుంతలపై వెళ్తూ ప్రమాదాలకు గురవుతూ ఇబ్బందులతో సతమత మవుతున్నారు. ప్రజలు, వాహనదారుల శ్రేయస్సుకు మదనాపురం ఎస్సై మురళి చొరవ తీసుకొని జేసిబితో గుంతలకు మట్టిని నింపించి దగ్గరుండి పనులు చేయించారు.రోడ్డుపై వెళ్తున్నా ప్రజలు ఎస్సై కృషిపై అభినందనలు తెలిపారు.



కళాకారులను ప్రోత్సహిస్తాం : ఎమ్మెల్యే

అచ్చంపేట : రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ హైదరాబాద్, సత్య సాయి కళా సమితి అచ్చంపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహిస్తున్న జానపద, యక్షగానం, పౌరాణిక నాటకం విజయవంతమయింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు యక్షగానం నాటకాన్ని ప్రత్యేకత కలసి చూశారు. అంతరించిపోతున్న జానపద యక్షగానం, పౌరాణిక కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అచ్చంపేటలో కళాభవనం నిర్మించాలని కళాకారులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. బాల బాలికలు చేసిన భరతనాట్యం ప్రేక్షకులను అకట్టుకుంది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తిరుమల, కృష్ణమాచార్యులు, కార్యదర్శి రఘుపతి, కళాకారులు ఉన్నారు.

రైతులకు భూస్వార పరీక్షలపై అవగాహన

తాడూర్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం రైతులకు భూస్వరా పరీక్షలు ఎలా చేయాలో రూపే విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూపే విద్యార్థులు ఆశ్రిత, ఆషిన్, అషియాన్ మాట్లాడుతూ పాలెం కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా రైతులకు అవగాహన కల్పిచారు. రైతులు తమ పంట పొలాలలో అధికంగా రసాయనక ఎరువులు వాడకుండా భూమిలో పరీక్ష చేయించుకుంటే తగినన్ని ఎరువులు వేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ఆర్థిక భారం పడకుండా ఉంటుందన్నారు. భూసార పరీక్ష ఎలా చేయాలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, నాగ మల్లయ్య రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండలంలోని కారుకొండ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మిద్దె వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బాలరాజ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్ రావు మాజీ సర్పంచి తిరుపతయ్య, గ్రామ సర్పంచి మిద్దె శ్రీశైలం, వెంకటేష్ పాల్గొన్నారు

మండలంలోని గుడ్లనర్వ గ్రామంలో అతినారపు అంతయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచి మాలిక్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల లక్ష్మయ్య, సంజీవ పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమం

వెల్దండ : మండల కేంద్రంలోని రంగానాయక దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూపతి రెడ్డి భక్తులకు అన్నం వడ్డించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కో-ఆప్షన్ నెంబర్ ఎన్నం కృష్ణారెడ్డి, భక్తులు సుధాకర్ రెడ్డి, కిషన్ రావు, జంగాచారి, శ్రీనివాసచారి, గోపాల్ చారి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు : ఎమ్మెల్యే



తాడూర్ : అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలో 11వ రోజు పాదయాత్రలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతున్నాయని, రాబోయే ఎలక్షన్లలో అన్ని స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకొని మళ్లీ సీఎం కేసీఆరే అవుతారన్నారు. పాదయాత్రకు పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మల బోనాలతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు



కోడేరు : ప్రభుత్వం గ్రామపంచా యతీ కార్మికులకు ఇచ్చిన మాటను తప్పిందని గ్రామపంచాయతీ కార్మికులు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల కోసం మళ్లీ సమ్మెలోకి వెళుతున్నట్లు మంగళవారం స్థానిక ఎంపీడీ వో కార్యాలయంలో సమ్మె నోటీసును గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవోకు అందజేశారు. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

అవయవదానంపై ప్రతిజ్ఞ

కందనూలు : పట్టణంలోనీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం అవయదానంపై ప్రతిజ్ఞ చేశారు. జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రచ్చ రఘు మాట్లాడుతూ మరణాంతరం అవసరమైన వ్యక్తులకు అవయవాలు, కణజాలను చేసి మానవతవాదులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి విభాగాల ఎచ్ఓడిలు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటంలోనే కార్మికులకు జీవోలు విడుదల

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల బకాయి బిల్లులను జీవో నంబర్ 138, 139, 141లను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జీవో ప్రొసీడింగ్ ఇచ్చిందని, ఇందుకు కారణం ఏఐటీయూసీ ఫలితంగానే ప్రభుత్వం స్పందించిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్లో నిర్వహించిన సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న వేతనాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గతంలో పోరాడి సాధించుకున్న 3వేల రూపాయల గౌరవ వేతన జీఓని అమలు చేయాలని, గత మూడు నెలలుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ధర్నాలు ఆందోళనలు నిరసనలు చేయగా, ఈనెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టారని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లుల జీవో నంబర్లు 138, 139, 141 లను విడుదల చేసిందని కొండన్న తెలిపారు. ఇప్పటికైనా కార్మిక పోరాటానికి స్పందించి బకాయి వేతన బిల్లుల విడుదలకు జీవో ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగా శ్రీనివాసులు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు ఎల్లమ్మ, నాగమ్మ, పార్వతమ్మ, మణెమ్మ, దేవమ్మ, జయమ్మ, సుజాత పాల్గొన్నారు.

29న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

కందనూలు : జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో భద్రపదమాసం పౌర్ణమి సందర్భంగా 29న శుక్రవారం ఉదయం 10.30గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. పాల్గొన్న భక్తులందరికీ గోత్రనామాలతో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే ఉచితంగా సామూహిక భోజనాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ఉన్నట్లు తెలిపారు. ఈ వ్రతాలలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని కోరారు. వివరాలకు 9440981253, 9440075238 లలో సంప్రదించాలని కోరారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

కల్వకుర్తి టౌన్ : చాకలి ఐలమ్మ 128వ జయంతిని కల్వకుర్తి పట్టణంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాని యాదవ్, గోపాల్, రాఘవేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ వీర వనిత నిప్పు కనిక భూ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి 128వ జయంతిని మండలంలో రజక సంఘం ఆధ్వర్యంలో మండల పెద్దలు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్కరు మెలగాలన్నారు.



ఓటర్ జాబితాలో పొరపాటు లేకుండా చూడాలి

◆ ఓటర్ ఎన్నికల పరిశీలకురాలు భారతీ లక్పతి నాయక్

నవతెలంగాణ-అచ్చంపేట

ఓటరు నమోదు ప్రక్రియను పొరపాటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకురాలు బి.భారతి లక్పతినాయక్ అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గాల్లోని అచ్చంపేట, బల్మూర్ మండలాల్లోని పుల్జాల, పోలిశెట్టిపల్లి తాండా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పుల్జాల 118, 119 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 865మంది ఓటర్లు ఉన్నారని, 6-ఫామ్ ప్రకారం 34, ఫామ్-7 ప్రకారం 16, ఫామ్-8 ద్వారా 8 వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించారు. పోశెట్టిపల్లి తాండా 160 పోలింగ్ కేంద్రంలో నమోదుకు ఫామ్-6 ద్వారా 101, ఫామ్-7 ద్వారా 37, ఫామ్-8 ద్వారా 8 దరఖాస్తులను ఆమె పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం అధికారులతో మాట్లడుతూ జాబితాలో నుంచి ఓటరును తొలగించేందుకు చేర్చేందుకు బదిలీ చేసేందుకు తప్పనిసరిగా ఫామ్-7, 8లను తీసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఓటు హక్కు నమోదుకు ఆ రాష్ట్ర డిక్లరేషన్‌ను పరిశీలించాకే నమోదుకు అనుమతించాలని చెప్పారు. ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలన్నారు. బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కొత్త వారి పేర్ల నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులతో పాటు చనిపోయిన వారి పేర్ల తొలగింపు తదితర అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పోలిశెట్టి తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్డీఓ గోపిరామ్ అచ్చంపేట, బల్మూర్ తహసీల్దార్‌లు శైలేంద్ర కుమార్, సలీముద్దీన్, కలెక్టరేట్ సూపర్డెంట్ కార్తీక్‌కుమార్, బీఎల్వోలు వెంకటయ్య, విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



బల్మూరు : మండలం పరిధిలోని శ్రీరాంనగర్ తాండలో మంగళవారం పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎలెక్టోరల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్టులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను చదువు పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సలీమ్, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



తాడూరు : ఓటర్ జాబితాలో పొరపాటు లేకుండా చూడాలని, ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకురాలు బి.భారతి లక్పతి నాయక్ అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లోని తాడూర్ మండలంలోని అంతారం గ్రామంలోని 235, 236, 237 పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. అంతారం గ్రామంలో 6-ఫామ్ ద్వారా 65, ఫామ్-7 ద్వారా74, ఫామ్-8 ద్వారా 93 వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఓటర్ నమోదు ప్రక్రియపై ఆమె అధికారులతో చర్చించారు. అంతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్డీఓ వెంకటరెడ్డి, తాడూర్ తహసీల్దార్ ప్రమీల, కలెక్టరేట్ సూపర్డెంట్ కార్తీక్ కుమార్, బీఎల్‌వోలు డిటీ కిరణ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రెండవ రోజుకు చేరుకున్న ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న 28వేల మంది ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. ఈ సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల యొక్క ఆరోగ్య సంక్షేమ కోసం పాటుపడుతున్న ఆశలకు పనిచేస్తేనే వేతనం అనే విధంగా అధికారుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి విధి నిర్వహణ కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ నిర్ణయించిన అనేక ట్రైనింగ్‌లు పొంది రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేసి ఆన్‌లైన్ పని చేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్, పోలియో, బాలింతల యోగక్షేమాలు నిత్యం పర్యవేక్షణ చేస్తున్న ఆశలకు ఫిక్స్‌డు వేతనం చెల్లించడంలో అధికారులు ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారన్నారు. కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిక్స్‌డు వేతనం చెల్లిస్తుంటే మరి తెలంగాణ ధనిక రాష్ట్రంలో ఎందుకు చెల్లించడం లేదన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అనేకమంది ఆశాల ప్రాణాలు పోయిన మొక్కవోని ధైర్యంతో ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్ఓ) గుర్తింపు పొందిన ఆశలకు ప్రభుత్వం మాత్రం చాలీచాలని వేతనం ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ మాత్రం వేతనాలు పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం మీరిచ్చే రూ.9750 వేతనం కాదని పారితోషకం అని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశ వర్కర్ల సేవలు గుర్తించి పెరుగుతున్న ధరలకు





అనుకూలంగా ఆశాల డిమాండ్లు పరిష్కరించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చంద్రకళ, సువర్ణ, లక్ష్మి, శకుంతల, జయశ్రీ, అమీనా, శివమ్మ, నాగలక్ష్మి, గౌరమ్మ, శోభ, అలివేల, కృష్ణవేణి, వసంత, భాగ్యమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుష్ప, స్వప్న, వరలక్ష్మి, కళావతి, భారతి, లక్ష్మి శ్రీలత, బాలమణి, మంగ, వరలక్ష్మి పుష్ప పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమ్మె మంగళవారం రెండు రోజు కొనసాగుతున్నది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రజిత పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు యూనియన్ మండల నాయకురాలు డి.విజయ, రజిత, శ్రీమతమ్మ, పార్వతమ్మ, పరంగస్, చంద్రకళ, పద్మ అలివేల, లక్ష్మి సాలమ్మ, రాధా బాయ్, కృష్ణ బాయ్, గాయత్రి పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు ఎంపీడీవో ఆఫీస్ ముందు నిరవధిక సమ్మె రెండవ రోజు చేపట్టారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి చెన్నమ్మ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్వతి, శశికళ, కృష్ణవేణి, జ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

బల్మూరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం దుర్మార్గమని రెండో రోజు జరుగుతున్న నిరవధిక సమ్మెలో మండల కేంద్రంలో మోకాలపై కూర్చొని చెవిలో



పూలు పెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు లక్ష్మీ విజయ, సీఐటీయూ మండల బాధ్యులు శంకర్ నాయక్, రాధా విజయ, జయ, సాయిలమ్మ, పార్వతమ్మ, భాగ్యమ్మ సైదమ్మ, శాంతమ్మ సోనా భాయి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తాడూరు : ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు నిర్ణయించాలని నిరవధిక సమ్మె రెండో రోజు అంబేద్కర్ స్టాచ్యూ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, ఆశలు సుజాత, పద్మజ, ఇంద్ర పుష్ప, రాఘవేని, కురువమ్మ చంద్రకళ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : వైద్య రంగంలో దాదాపుగా 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్‌లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో మంగళవారం రెండవ రోజు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెను నిర్వహించారు.


కోడేరు : మండల కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద, భాగ్య, అమృత, వెంకటమ్మ, పుష్ప, బాలమని, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10లక్షలు, ఆయాలకు 5లక్షలు ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అదేవిధంగా టీచర్లకు 10లక్షలు, 5లక్షలు హెల్పర్లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలన్నారు. ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 2017 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంటర్ల తాళాలు పగలగొట్టి అధికార పార్టీ నాయకులు సర్పంచులు అత్యుత్సాహం ప్రదర్శి స్తున్నారని తాళాలు పగలగొట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మెకు పిలుపునిచ్చిన సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ, అంజనమ్మ, జయమ్మ, యాద మ్మ విజయలక్ష్మి సుచిత్ర, రజియా, సువర్ణ, పార్వతి, కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి,





భాగ్యమ్మ, అలివేల, జయమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నేత తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అంగన్వాడీ ఉద్యోగులతో పాటు ఆశ వర్కర్లు వేరువేరుగా సమ్మె చేస్తున్నారు. దీక్ష శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు.

బల్మూరు : మా చెవుల్లో పూలు పెట్టి మమ్ములను మోసం చేయలేవు కేసీఆర్ అంటూ మంగళవారం అంగన్వాడీల సమ్మెలో చెవిలో పూలతో నినదించారు. గత 16 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని అంగన్వాడీల యూనియన్ నాయకులు సమ్మెలో ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రాజెక్టులోని





అంగన్వాడి టీచర్లతో పాటు యూనియన్ నాయకులు లీలావతి, భారతి, జయప్రద, పార్వతమ్మ, కృష్ణవేణి, బాలమణి, సాబేర, కృష్ణమ్మ తిరుపతమ్మ పార్వతి, పద్మ, ఝాన్సీ, పుష్ప, శాంత, మంజుల, శారద, కృష్ణమ్మ ఉన్నారు.

వంగూరు : మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు, ఆశ వర్కర్లకు మద్దతు తెలిపి, తమవంతు సహాయం చేస్తానని బహుజన్ సమాజ్ పార్టీ అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మోతుక్కూరి నాగార్జున్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బండపల్లి శివరాములు, అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షులు గుద్దటి మల్లయ్య, జనరల్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, వంగూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, ఉప్పునుంతల మండల నాయకులు భీంపాకుల జంగయ్య, చింతపల్లి అంజి, అన్నారం శివ పాల్గొన్నారు.

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు మంగళవారం మండల కేంద్రంలో రోడ్లు ఊడుచుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు అక్బర్, సుకన్య, బేగం, సులోచన, జ్యోతి, శ్రీలత, అభిభ, మణెమ్మ, సుజాత, సుగుణ, సునీత పాల్గొన్నారు.


పెద్దకొత్తపల్లి : అంగన్వాడి టీచర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పగడాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ దగ్గర అంగన్వాడి టీచర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కొల్లాపూర్ ఆయన సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, మండల టీడీపీ అధ్యక్షులు మైబూసు, కొనముని సత్యనారాయణ, అంగన్వాడీ ఉద్యోగులు సాయిలీల, జ్యోతి, నిర్మల, సులోచన, కృష్ణవేణి, మాధవి, చెన్నమ్మ రేవతి పాల్గొన్నారు.

అసాంక్రమిక వ్యాధులను ముందే నివారించాలి

◆ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. సుధాకర్ లాల్

అచ్చంపేట : అసాంక్రమిక వ్యాధులను ముందే గుర్తించి నివారించాలని, అకాల మరణాలను నివారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్ లాల్ వైద్యులకు సిబ్బందికి సూచించారు. మంగళవారం వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పీ, స్టాఫ్ నర్స్‌లకు, సూపర్వైజర్స్‌కు, ఏఎన్ఎంలకు జీవనశైలి వ్యాధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనశైలి వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం వల్ల 60శాతం మరణాలు సంభవిస్తున్నాయని, కావున అక్టోబర్ 3 నుంచి 30ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరిని ఇంటింటికి వెళ్లి జీవన శైలి, వ్యాధుల కొరకై పరీక్షించాలని తెలిపారు. ప్రతిరోజు కనీసం 30నిమిషాలు వ్యాయామం, నడవడం చేయాలని, యోగ, ధ్యానం చేసి మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. 30ఏండ్లు పైబడిన వారిని ముందే పరీక్షించడం వల్ల అసాంక్రమిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభించడం వలన మరణాలను అరికట్టవచ్చని తెలిపారు. డాక్టర్ కల్పన జిల్లా టీఓటీ రక్తపోటు, మధుమేహం, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లను క్షేత్రస్థాయిలో ఏ విధంగా గుర్తించాలో తదితర విషయాలపై వైద్య అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తారాసింగ్, వైద్యాధికారులు, డివిజనల్ ఉప సహాయ మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, శ్రీను పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

కందనూలు : వైద్య ఆరోగ్యశాఖ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నేషనల్ ప్రోగ్రాం ఫర్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ అనగా అసంక్రమిత వ్యాధులపై శిక్షణను జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ వెంకటదాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్రస్థాయి శిక్షణ పొందిన వైద్యాధికారి డాక్టర్



స్వరూప, స్టాఫ్ నర్స్ కవిత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ పాల్గొని అసంక్రమిత వ్యాధులు అయిన బీపీ, షుగర్, క్యాన్సర్ అనగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌లపై నాగర్‌కర్నూలు డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, ఎన్సీడీ సూపర్వైజర్లకు, స్టాఫ్‌నర్స్‌లకు హెచ్‌పిలకు శిక్షణను ఇచ్చినారు. కార్యక్రమంలో ఎన్సీడీ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయ్ కుమార్, ప్రవీణ్, డెమో నరసింహ, డీడియం సందీప్, నవీన, ఆర్‌శ్రీను, సాగర్, నరసింహ హెచ్ఇ పాల్గొన్నారు.

వైభవంగా ఐలమ్మ జయంతి : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : చాకలి ఐలమ్మ జయంతిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పోరాట యోధురాలు, వీరవనిత, చిట్యాల(చాకలి)ఐలమ్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించి, ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబరు 26, 1895 వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించినట్లు పేర్కొన్నారు. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగిందని, భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ ఎదిరించిందన్నారు. వీరవనిత చాకలి ఐలమ్మ జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించింది అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్ జెడ్పీ టీసీ లు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మల్దకల్ మండల రైతు సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్లు మురళి, కృష్ణ, శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు సత్యంరెడ్డి , విక్రంసింహారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోటేష్, రంజిత్, నాగులు యాదవ్, అన్వర్, శంకర్,అన్వర్ కృష్ణ, వీరేష్, గద్వాల టౌన్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంజి పేట మధు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులంబ గద్వాల : పేదల సొంతింటి కల నెరవేర్చలనే లక్ష్యంతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందుకు సంబంధించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదల లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, కౌన్సిలర్ మురళి, కృష్ణ, శ్రీను, గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కోటేష్, నాగులు యాదవ్ రంజిత్, సీతారాములు కృష్ణ వీరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండాలకు గుర్తింపునిచ్చిన ఘనత సీఎందే

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కెటిదొడ్డి మండలంలోని పూజారి తండాకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ మండల అధ్యక్షురాలు కమలమ్మ, లక్ష్మీ, శాంతమ్మ, వెంకటమ్మ, వాల్యా నాయక్, గుణ్య నాయక్‌లతో పాటు మరికొందరూ ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. అలాగే పూజారి తండాకి బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వెంకటేష్ నాయక్, పుణ్య నాయక్, చిన్న వెంకటేష్ నాయక్, చందానాయక్, లచ్చా నాయక్, రాములు పాండు, జోడి చెవిటి మున్యా, మున్యా నాయక్, రాములు రెడ్యా, రందన్ నాయక్, రమేష్ నాయక్, బజ్యా నాయక్, గణపతి నాయక్, గోవిందు నాయక్, జంగ్లి నాయక్, గోపాల్ నాయక్‌లతో పాటు 30 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలకు అధిక నిధులు కేటా యిస్తుండటంతో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. గిరిజనులను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. గిరిజనుల చిరకాల స్వప్నమైన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల అధ్యక్షుడు ఉరుకుందు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ ,బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గోపి, నర్సింహులు నాయక్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ర్యాలీ



గట్టు : జాతీయ పోషణ మాసం సందర్భంగా మండలం మాచర్ల గ్రామంలో అంగన్వాడీలు మంగళవారం ర్యాలీ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం, పాలకూర, మునగాకు , బొప్పాయి , నారింజ, పాలు, గుడ్డు, అరికెలు, సజ్జలు, రాగులు , మినుములు కొర్రలు , జొన్నలు, తల్లిపాల ప్రాముఖ్యత , రక్తహీనత, తాగనీటి పరిశుభ్రత , హ్యాండ్ వాష్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు , చిన్నారులు, కిశోర బాలికలు, సూపర్వైజర్ వాసంతి , అంగన్వాడి టీచర్స్ చంద్రకళ, సుజాత , జయలక్ష్మి పాల్గొన్నారు.

అంకితాభావంతో పనిచేయాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : విధినిర్వహణలో అంకితాభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందిస్తూ ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారు. మంగళవారం జిల్లా లో కారుణ్య నియమాకం కింద ఇద్దరికి జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ కారణాలవల్ల తల్లిదండ్రులు చనిపోయిన వారికీ ఉద్యోగాలు వారి పిల్లలకు రావడం జరిగింది. అందులో భాగంగా కలెక్టర్ చాంబర్ లో జిల్లాలోని ఇద్దరికీ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కారుణ్య నియామక కింద ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇద్దరికీ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఉద్యోగ అనుభవం టైపింగ్, కంప్యూటర్ వర్క్, రాయడం ,చదవడం వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఏ పని అప్పగించిన బాధ్యత యుతంగా పనిచేసి ఉన్నతాధికారుల గుర్తింపు పొందాలని ఆదేశించారు. ఉద్యోగాలు పొందిన వారిలో నాగేశ్వరి తండ్రి లక్ష్మన్న గద్వాల్ మండలం (సమాచార శాఖ,) కే. అరవింద్ రావు తండ్రి కె. రవి ప్రకాష్ ,రాజోలి మండలం (జిల్లా కోశాదికారి,) ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, , ఏ ఓ వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : కలెక్టర్

- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 128 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరు షాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ లు (ఏ సి ఎల్ బి) అపుర్వ్ చౌ హాన్, చీర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి శ్వేత ప్రియ దర్శిని, ఏఓ బద్రప్ప, జిల్లా అధికారులు, జయశ్రీ, నర్సిం హులు, అశోక్ , కోట్ల వీరేష్, జి.నాగరాజు, శ్రీరాములు ,నరసింహులు, ములకలపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





వీరత్వాన్ని ప్రతీక ఐలమ్మ పోరాటం : ఎస్పీ

తెలంగాణ మహిళల చైతన్యానికి, వీరత్వాకి ప్రతీకగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నిలిచిందని ఎస్పీ కె. సృజన అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 128 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదల తరుపున పెత్తందారులతో పోరాడిన ఐలమ్మ తెలంగాణ మహిళ వీరత్వానికి నిదర్శనం అని, భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టి చాకిరీ విముక్తి కోసం భూస్వాములను, రజాకార్లను ఎదురిస్తూ పోరాడటంతో పాటు పీడిత ప్రజలను ఏకం చేసి చైతన్యం చేసిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . నాటి పోరాట యోధుల చరిత్రను నేటి తరం మరవకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి, సాయుధ దళ డీఎస్పీ పీ.ఇమ్మానుయేల్, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రాజు, ఆర్.ఐ వెంకట్, ఎస్సై లు విక్రమ్ , రజిత , ఆర్ ఎస్సై చంద్ర కాంత్, సూపరింటెండెంట్ నయీం , డీసీ ఆర్బీ, ఐటీ, కార్యాలయ సిబ్బంది త పాల్గొన్నారు.

వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలో జమచేయాలి
- అక్టోబర్ 3న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీ. గట్టన్న

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి , తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీ.గట్టన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలని పలుమార్లు మున్సిపల్ చైర్మన్ , కమిషనర్ కు వినతి పత్రాలు అందించినా ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడం సరికాదని, కార్మికులు పస్తులతో పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చైర్మన్, కమిషనర్ స్పందించి ఈ నెల చివరి లోగా మూడు నెలల జీతాలు చెల్లించాలని, లేనిచో కార్మికులంతా కలిసి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కూడా గత ఎనిమిది నెలలుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయడం లేదని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న ఈ ఎస్ ఐ, పీ ఎఫ్ డబ్బులు మొత్తం వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 3న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) గద్వాల పట్టణ కమిటీ అధ్యక్షులు ఎం. రాజేష్ ప్రధాన కార్యదర్శి ఆటో నరసింహ, సభ్యులు శ్రీనివాసులు, ఎండీ. మౌలాలీ, రవి, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





రుణమాఫీ పూర్తి చేయండి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : పంట రున్నానికి సంబంధించిన డీ బీ టీ పెయల్యూర్ లను రెండు రోజులో పూర్తి చేయాలనీ, క్రాప్ లోన్ రుణ మాఫీ త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సహకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్సు సమావేశ హాల్‌లో బ్యాంకర్ల , మండల వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాల రెన్యూవల్ లో వ్యవసాయ అధికారులు బ్యాంకర్లకు సహకరించాలని అన్నారు. జిల్లాలో పంట రుణ మాఫీని త్వరితగతిన పూర్తి చేయాలనీ బ్యాంకర్లకు ఆదేశించారు. బ్యాంక్ కు వచ్చే రైతులకు రుణ మాఫీ, కొత్త రుణాలకు ఖాతా లు ఓపెన్ చేయడం పై బ్యాంకర్‌లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పీ ఎం ఎఫ్ ఎంఈ , ముద్ర లోన్ల కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. రుణామాఫీ బ్యాంకుల వారీగా రైతులకు సమాచారం ఇచ్చి పూర్తి చేయాలనీ, రైతుల అకౌంట్ ల లో అమౌంట్ వచ్చింది.. రెన్యూవల్ చేసేందుకు బ్యాంకర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఎఫ్ఎంఈ రుణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేనేత , ముద్ర రుణాలకు సంబంధించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూబీ ఐ ఆర్ ఎం సత్యనారాయణ, ఏ పీజీవీబీ ఆర్ ఎం రంజిత్ కుమార్, ఎస్ బీ ఐ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, , ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, డీ ఆర్ డీ ఏ ఉమాదేవి, చేనేత అభివృధి అధికారి గోవిందయ్య, వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, మండల వ్యవసాయ అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీ ఇవ్వకపోతే కలెక్టరేట్ ముట్టడి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న



అలంపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ హామీ తక్షణమే నెరవేర్చాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో రైతు వేదిక భవనం వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ కాలేదని, పలుమార్లు సంబంధిత వ్యవసాయ, బ్యాంకు అధికారులను కలిసిన రుణమాఫీ కావడం లేదన్నారు. స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రుణమాఫీపై సరైన నిర్ణయం తీసుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు వేమారెడ్డి, నల్లగాసుల జయ రాముడు, మహేష్, రాంపోగు ఆంజనేయులు, రామేశ్వర్ రెడ్డి, గౌస్ పీరా, ఈశ్వరన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ ఉద్యోగులుచేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అంగనవాడీ టీచర్లు, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు , ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి , ఏమేలమ్మ , నర్మద , ఫరీదా , సలోమి , అరుణ్ జ్యోతి , శిరీష, ఈశ్వరమ్మ , సోమేశ్వరిచ, శాంతమ్మ , పుష్ప, సుమలత తదితరులు పాల్గొన్నారు.





ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఏమెలమ్మ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు గత 16 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్ వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, అన్నమ్మ, రాజ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ



అలంపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు దాదాపు 28 వేల మంది ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఫిక్స్ వేతనం రూ. 18వేలు చెల్లించాలని , పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా రూ. 5 లక్షలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులు 50 వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, అధికారుల వేదింపులు తగ్గించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ నిరవధిక సమ్మెలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాగేశ్వరమ్మ, కృష్ణవేణి, అంజ నమ్మ, భారతి, పద్మ, ప్రమీల, శ్రీదేవి, నాగలచ్చామ్మ పద్మావతి, శివలిల, చిట్టెమ్మ, విజయమ్మ పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి ..

ఉండవల్లి : ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూమండల కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆశా వర్కర్లను లను వే ట్టి చాకిరి పని చేయించుకోవడం తప్పా వాళ్లకు న్యాయం చేయడం లేదని ఆరోపించారు.కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షు రాలు అమ్ములమ్మ , సుజాత , మద్దమ్మ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక నిఘా ఉంచాలి : ఎస్పీ

కోస్గి : రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గుండుమల్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలు, కోస్గి మండలంలో బలబద్రయపల్లి, హస్ మాన్ పల్లి, మిర్జాపూర్, ముశ్రిపా, చంద్రవంచ, హాకింపెట్, పోతిరెడ్డిపల్లి తదితర గ్రామాలలోని పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్స్, ప్రహరీ గోడ, కరెంట్, వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలను లేని చోట ఏర్పాటు చేసుకోవాలనిఆదేశించారు. కోస్గి మండలంలో మొత్తం 60 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, సమస్యాత్మక గ్రామాలు 9, సమస్యాత్మక పోలింగ్ బూత్ లు 35 ఉన్నాయన్నారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ జనార్ధన్, ఎస్బిసిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసులు, ఎంపీపీ మధుకర్ రావు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సహకరించాలి : కలెక్టర్

నారాయణపేట టౌన్ : వ్యవసాయ అభివృద్ధిలో ఎరువులు, క్రిమిసంహారక మందుల డీలర్లు రైతులకు సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా సింగారంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్ ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం బ్యాచ్ రెండును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రసాయన ఎరువుల క్రిమిసంహారక డీలర్లకు ఏడాదిలో 48 వారాలపాటు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణలో పంటల సాగు పంటలకు వచ్చే చీడపీడలు క్రిమిసంహారక మందుల వాడకం, భూసార పరీక్షలు, వ్యవసాయ ప్రదర్శన క్షేత్ర సందర్శన, అరకార్డుల నిర్వహణ, కమ్యూనిటీ స్కిల్స్ , పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. రికార్డ్ మెయింటైన్ చేయాలని, ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని అన్నారు. నారాయణపేట జిల్లాలో 200 ఎరువుల డీలర్ దుకాణాలు ఉన్నాయని , ఇట్టి శిక్షణను ఆయా మండలాల, గ్రామాల రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సర్పంచ్ జయంతి శ్రీనివాస్ రెడ్డి, డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామారెడ్డి



నారాయణపేటటౌన్ : ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల సమ్మెలో భాగంగా మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టిన ఆశా వర్కర్ల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు పమాద బీమా కల్పించాలని అన్నారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ వద్ద మంగళవారం అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లా డుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు ,బలహీనా వర్గాలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని దశలవారీగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఆశా కార్యకర్తలు పోరాటం కొనసా గిస్తామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ మండల కార్య దర్శి జోషి ,ఆశావర్కర్లు ఆనందమ్మ ,చన్నమ్మ, కవిత, విజయలక్ష్మీ ,రాధిక ,భా రతి , ఇందిర, సుమలత, లలిత, అరుణ , యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి , యూనియన్ నాయకులు నాగమణి, రాధిక, జయలక్ష్మిలతోపాటు వందమంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ఊట్కూర్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెను ఉద్దేశించి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం చెల్లించాలన్నారు. పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం ఆశావర్కర్ల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని , పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు. ఆశా కార్యకర్తల యూనియన్ మండల అధ్యక్షురాలు స్వప్న , ప్రధాన కార్యదర్శి ఇందిరా, ఉపాధ్యక్షురాలు, అమీనా బేగం సహాయ కార్యదర్శి యశోద, కోశా ధికారి గోవిందమ్మ, సుజాత, రేణుక, సుజాత, పద్మ, జ్యోతి, పార్వతమ్మ, గౌరీ, గంగ మ్మ, రసీదా బేగం రాధిక, కే సుజాత, పుష్పలత, బాలమ్మ, రామేశ్వరి, తిరుపతమ్మ లక్ష్మి, యూనియన్ నాయకులు కళావతి, నరసమ్మ, రాధా, వెంకటమ్మ, ఆశాబీ, శశిరేఖలతో పాటు 40 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశావర్కర్ల సమ్మె



మాగనూర్ : రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని ,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా , ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాకార్యర్తలను గుర్తించి ఫిక్స్ వేతనం ఇవ్వాలని చనిపోయేన వాళ్ల స్థానంలో వారసులకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, మాగనూరు మండల అధ్యక్షురాలు శాంతమ్మ, రేణుక, పద్మమ్మ, వెంకటమ్మ అనురాధ, శృతి, పారిజాత, అనిత, సత్యమ్మ, పార్వతమ్మ కృష్ణవేణి, పద్మ, సుమంగళ, పార్వతి, పద్మావతి, సుమిత్ర, మల్లమ్మ, శరణమ్మ ఆశమ్మ, రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో సీసీరోడ్ నిర్మాణం పనులకు స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, భూమిపూజ చేశారు. గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఐదవ వార్డ్ అండ్ 6వార్డులో ప్రజల ఇబ్బందులను గుర్తించి గ్రామపంచాయతీ ఆరు లక్షల నిధులకు సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ప్రజావాణి హాల్లో బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణమాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కుల సంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, ప్రజలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి : అదనపు కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

వీరనారి చాకలి ఐలమ్మను స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ పీ. అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి అయిలమ్మ 128వ జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట శైలీని కొనియాడారు.ఈ కార్యక్రమములో ఆర్డీఓ రాంచం దర్, బీసీ అభివృద్ధి జిల్లా అధికారి కృష్ణమాచారి, ఏ ఓ నరసింహ రావ్ , రజకసంఘం నాయకులు చంద్రశేఖర్, రఘు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం..

వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భారం బాయి నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు 200 ల బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పళ్ళ వీధిలోని అనంతశయన ఆలయంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట వేగుచుక్క అని కొనియాడారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి సాయిబన్నసీపీఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ తెలంగాణలో నాడు రజాకర్ల వెట్టి చాకిరి విముక్తి కోసం, దున్నేవాడికి భూమి దక్కాలని సాగిన సాయుధ రైతాంగా పోరాటం దేశం నలుమూలల వ్యాప్తి చెందిన పోరాటంలో ఐలమ్మ పాత్ర అజరామరం అని అన్నారు. అప్పట్లో తుపాకీ చేతబట్టి దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో శివంగిలా పోరాడిందన్నారు. తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలిచి ఉన్నారు. అలాంటి ఆదర్శమూర్తి జయంతి నారాయణపేటలో ఘనంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఐలమ్మ విగ్రహాన్ని పెట్టడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సామాజిక వర్గంలో ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు, మెడిసిన్, ఇంజినీరింగ్ లలో ప్రతిభా చాటిన విద్యార్థులని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప రిటైర్డ్ టీచర్, వెంకటప్ప టీచర్, పటేల్ నరసింహులు తిరు పతయ్య, జగన్నాథం, లలితమ్మ వాబప్ప, రాములు, బాలు, సురేష్,నగేష్,మొగల్మడక సర్పంచ్ మహిపాల్ పాల్గొన్నారు.





ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి..

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్లలో మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు , బీఆర్ ఎస్ నాయకులు ముదిరాజ్ బీసీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ ..

నర్వ : తెలంగాణ సాయుధ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వైస్ ఎంపీపీ వీణావతి, నర్వ గ్రామ సర్పంచ్ పీ. సంధ్య అన్నారు. రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జగన్నాథ్, రజక సంఘం మండల నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో విప్లవాగ్నిగా నిలిచి నిజం నవాబు గుండెల్లో ఐలమ్మ వణుకు పుట్టించిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రజకుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ గ్రామ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, గౌర అధ్యక్షులు డ్రైవర్ బుచ్చన్న, మండల అధ్యక్షుడు బొజ్జన్న, మండల ప్రధాన కార్యదర్శి అంజి లంకాల, నర్వ గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, రవికుమార్, రమేష్, బుచ్చన్న, నర్సింలు, యాదేశ్, గోపి, ఫకీరయ్య, ఖాసీం, నాగరాజు నవీన్, వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి : సీఐటీయూ





నారాయణపేట టౌన్ : అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, తక్షణమే పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం 16వ రోజు అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె లో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని సీఐటీయూ అంగన్వాడీ ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్వర్యంలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు.16 రోజులు పూర్తయిన స్పందించకపోవడం సిగ్గుచేటని, మంత్రి సత్యవతి రాథోడ్ అసత్యాల ప్రచారం మానుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని అంగన్వాడీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్ధతినీ అనుసరించి పోరాటంలో లేని సంఘాలతో చర్చలు జరిపిందని, అతి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్లను ఏవి కూడా ప్రస్తావించలేదు. బతికి ఉన్నప్పుడు కావాల్సిన సౌకర్యాలను కల్పించకుండా ఆ డిమాండ్స్‌ను పక్కన పెట్టి కేవలం దహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకూ రూ.10 వేలు నిర్ణయించడం దారుణమన్నారు. మినీ వర్కర్ల సర్కులర్లో మినీలను మెయిన్ టీచర్స్ గా నియామకం, హెల్పర్ల నియామకం పైన స్పష్టత లేదన్నారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి , జిల్లా కమిటీ సభ్యులు పవన్, నరేష్, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, యూనియన్ (సీఐటీయూ) నారాయణపేట ప్రాజెక్టు నాయకులు చక్రవేణి, ఇందిర, సావిత్రి బాయి, విజయలక్ష్మి, పద్మ, సువర్ణలతో పాటు 200మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్‌రాజ్ అన్నారు . మంగళవారం మక్తల్ పట్టణంలో అంగన్వాడీలు చేస్తున్న 16 వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంతరాష్ట్ర రహదారిపై గంటపాటు అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 48 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్‌లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడీ ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేదలకు సేవలు అందిస్తున్నారన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్లా వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలను బేషరతుగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోవింద్ రాజ్ ప్రసన్న , శివకుమారి, ఆశమ్మ, సునీత, మల్లమ్మ మంజుల, అంగన్వాడీలు విజయలక్ష్మి, మంజుల , గిరిజ, జమున, విజయలక్ష్మి, సుశీల, భారతమ్మ, లక్ష్మీదేవి, సునంద, కళావతి, అనిత, సునీతనర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. భాగ్యలక్ష్మి, సునీత, గిరిజ , వాయిదా బేగంవెంకటమ్మ. ఉమాదేవి మణెమ్మ, శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

- సీసీఆర్ బీడీ.ఎస్.పీ వెంకటేశ్వరరావు

ఊట్కూర్ : గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని బిసిఆర్ బి డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉట్కూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి డీఎస్పీ భద్రతా పరమైన సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూడాలని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సూచించారు. గణేష్ నిమజ్జన సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిం చాలన్నారు. విధుల్లో ఉండే పోలీస్ లు అలసత్వం వహించరాదని , గణేష్ ఊరేగింపు సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీసులు తమకు కేటాయించిన ప్రదేశంలో ఉంటూ సంయమనం పాటించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని డీఎస్పీ సూచించారు. ఉట్కూర్ గణేష్ నిమజ్జనంలో 100 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సీఐలు రమ్ లాల్, రాజేందర్, ఆర్ ఐ శేఖర్ బాబు, ఉట్కూరు ఎస్ఐ గోకరి, వివిధ ప్రాంతాల ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



నారాయణపేటటౌన్ : పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నారాయణపేట పట్టణం, మండలంలో అట్టహాసంగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రారం భించారు. నారాయణ పేట మండలం లోని జాజాపూర్ గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో, పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం 5 దశాబ్దాల కిందట పీఆర్టీయూ ఆవిర్భవించిందని అన్నారు. నాటి నుంచి ఉపాధ్యాయుల శ్రేయస్సుకు పాటుపడుతూ సమస్యల సాధనలో ముందుంటుందన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు, గవర్నమెంట్ ఉపాధ్యాయుల, కేజీబీవీ, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, ఐసీడీఎస్ ఉద్యోగులు, అన్ని వర్గాల ఉపాధ్యాయ, ఉద్యోగుల బాగోగులు, సమస్యలు వాటి సాధన గూర్చి ఆలోచించే తెలంగాణ రాష్ట్రంలో ఏకైక సంఘం పీఆర్టీయూ ఒక్కటే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికపరమైన బకాయిలు, బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలు ఒక్కొక్కటిగా ఈ విధంగా సంఘం ఒక కార్యచరణ, ఒక పద్ధతి ప్రకారం, సాధిస్తూ వస్తుందని అందరికీ తెలిసిన విషయమే అని పేర్కొన్నారు. నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కొత్తగా ప్రమోషన్లో భాగంగా వచ్చిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, అయూబ్, సత్యనారాయణ సింగ్, నాందేవ్ గార్లకు ఘనంగా స్వాగతం పలుకుతూ సంఘ పరంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్, పట్టణ అధ్యక్షులు వాణిశ్రీ, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు నరేష్, ప్రకాష్,విజయ్ కుమార్ అరవింద్, శ్రీనివాస్, డిఎస్ఓ భాను ప్రకాష్, గ్రౌండ్ హై స్కూల్, బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలో గల యుపిఎస్, పిఎస్ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, నాగభూషణం, శంకర్, వెంకటేశ్వర్లు, శంకర్, సత్య నారాయణ, రామ్ చంద్ర రెడ్డి, సుదర్శన్, జగదీష్, ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



నారాయణపేటటౌన్ : హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రాయల చంద్రశేఖర్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర సెకరటేరియేట్ మెంబర్ అన్నారు. ఊట్కూర్ మండలం వల్లంపల్లి శివారు సర్వే నం.48/2 లో గుర్తించిన ఇంటి స్థలాలు లబ్ధిదారులకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం స్థలాలను అప్పగించి, మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీలో సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకునుటకు మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అధ్యక్షతన, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఊట్కూర్ మండలం వల్లంపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని చిట్టెం నర్సిరెడ్డికాలనీ ఇళ్ల ప్లాట్ల లబ్ధిదారుల కాలనీలో కడు నిరుపేదరికంను అనుభవిస్తున్న వారికి ఇళ్ల ప్లాట్లను కేటాయించారని, వారంతా దినసరి కూలీ,రోడ్ల పక్కన చిరు వ్యాపారం చేసుకునే వారని పేర్కొన్నారు. నారాయణపేట పట్టణంలో స్వంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వంత ఇల్లు నిర్మాణం చేసు కొనుటకు స్థలాన్ని వల్లంపల్లి శివారు సర్వేనం.48/2లో విస్తీర్ణం ఎ15 గుంటలు భూమిని ప్రభుత్వం రెవెన్యూ డివిజినల్ అధికారి ద్వారా ప్రొసిడింగ్ నెం. 1/1423/2006తో ఇంటి స్థలాల కొరకు నారాయణపేట గ్రామ నివాసి అయిన ఉమాకాంత్ తండ్రి సిద్ధప్పతో కొనుగోలు చేశారు. 27.01.2007న అసిస్టెంట్ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖగారి కోరిక మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పైన తెలిపిన ఇళ్ల స్థలాలను అప్పగించారని పేర్కొన్నారు. నాటి ఎమ్మెల్యే ఇళ్ళను మంజూరీ చేశారు. 75 చ.గజాల్లో నిర్మాణం కూడా చేపట్టారు.ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ. 40 వేలు లబ్ధిదారులు తమ వాటాగా రూ.10 వేలకు పైగా ఖర్చు పెట్టుకున్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యుత్, తాగునీటి, రోడ్ల వసతి కల్పించలేదని, పైగా అక్కడి ఇంటి స్థలాల నుంచి ఖాళీ చేయించే ప్రయత్నానికి పాల్పడుతున్నారన్నారు. దీంతో రిట్ పిటీషన్ నెం. 33315/2022 హైకోర్టులో కేసు వేసుకోవటం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు కేసులను పరిశీలించి లబ్ధిదారులకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. కోర్టు ఆర్డర్స్ దిక్కరించి స్థలం పైకి వచ్చి ప్రభుత్వ అధికారులు తహసీల్దారు, ఎస్సైలు లబ్ధిదారులను భయాందోళనలకు గురిచేయడం తగదన్నారు. మైనారిటీ కాలనీ పేదలకు విద్యుత్, తాగునీటి వసతిని పునరుద్ధరణ చేయాల్సిందిగా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.ప్రజాపంథా రాష్ట్ర నాయకులతో కలిసి నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్షని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి లబ్ధిదారులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ.(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, రాష్ట్రనాయకులు ఎం.క్రిష్ణ,రాష్ట్ర నాయకులు ఎం.హన్మేష్, బీ.రాము డివిజన్ కార్యదర్శి, జిల్లా నాయ కులు అడ్వకేట్ కాలేశ్వర్, కిరణ్ సలీం, కెంచె నారాయణ ప్రజాపంథా పట్టణ కార్యదర్శి, టౌన్ నాయ కులు సాధిక్, సలీం, పార్టీ జిల్లా నాయకులు యాదగిరి, ప్రశాంత్, కొండ నరసింహులు, నర సింహ, కిరణ్, వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ, రాము, హాజీ, సలీం, జిల్లా నాయకత్వం, మైనార్టీ కా లనీ,చిట్టెం నర్సిరెడ్డి కాలనీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.